www.dainamicnews.com
శుభోదయ
డైనమిక్
dianamicnews Tv
dianamicnews.epaper.com
ప్రజల కోసం - ప్రగతి కోసం

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
డైనమిక్ దినపత్రికలో
అన్ని మండలాల వారీగా
విలేకరులు కావలెను.
డైనమిక్
CELL : 96523 03089

తెలంగాణా- ఏపి | సంపుటి : 1 | సంచిక : 175 | పేజీలు : 4 | ఎడిటర్ : పర్వతం పరమేష్ | శుక్రవారం 23 అక్టోబర్ 2026 | వెల : 4/-

డిండికి నీటి తరలింపు ఆపండి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలమూరు నేతల విజ్ఞప్తి
- డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన మహబూబ్‌నగర్ నేతలు
- ప్రస్తుత విధానంతో పాలమూరు ఆయకట్టుకు నష్టం తప్పదని ఆందోళన
- ప్రత్యామ్నాయ మార్గంలో డిండికి నీరు సరఫరా చేయాలని సూచన
- అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ

హైదరాబాద్

డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు - మిగతా3లో



2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు

- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు
- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదు
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

బీసీలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- పండుగ సాయన్న పోరాటం ఎందరికో ఆదర్శం
- ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటు
- ముదిరాజ్ బిడ్డలకు మరిన్ని రాజకీయ అవకాశాలు..
- కులగణనతో దేశానికి ఆదర్శంగా నిలిచాం
- ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి ముందడుగు
- 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ
- ముదిరాజ్‌లకు సంపూర్ణ న్యాయం చేస్తాం
- పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటాలి



హైదరాబాద్

భూస్వాములు, జమిందార్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, పేదల పక్షాన నిలిచిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచిన పండుగ సాయన్నకు చరిత్రలో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రకటించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. పండుగ సాయన్న తన కాలంలో దొరలు, భూస్వాములు ఆక్రమించిన భూములను పేదలకు దక్కేలా పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాజంలోని - మిగతా3లో

మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది

- ప్రధాని నరేంద్ర మోదీపై పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రసంశల జల్లు
- ఆయన తన స్నేహితుడని చెప్పుకోడవం గర్వంగా ఉందని తెలిపారు.
- వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు
- భారత్ వంటి శక్తివంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచకోవడం గర్వకారణం



ఈ పాపంలో ఎందుకు భాగమయ్యారు

- విరాళాల చోరీపై మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఆరోపణలు
- రామాలయ విరాళాల చోరీ జరిగి ఇన్ని రోజులు గడిచినా ఆ విషయంపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు
- కోట్ల మందినుంచి సేకరించిన వేలకోట్ల రూపాయల విరాళాలు లూటీ అయ్యాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్
- విచారణ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు

మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు ధరల పరిమితి

- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- తమిళనాడులో మంత్రులు, ఎమ్మెల్యేల అధికారిక వాహనాలపై ధరల పరిమితి
- మంత్రులకు రూ. 26 లక్షలు, ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షలుగా గరిష్ఠ ధర
- పదవి కోల్పోతే వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలన్న నిబంధన
- ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్ పోర్టల్ ద్వారానే కొనుగోలు చేయాలన్న ప్రభుత్వం
- ఏటా వాహనాల కొనుగోలు ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు అవకాశం

టీడీఆర్ లావాదేవీల్లో మోసాలకు చెక్

- టీడీఆర్ పోర్టల్‌లో ఆధార్ అథెంటికేషన్..
- టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం
- మోసాలు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ల నివారణే ప్రధాన లక్ష్యమని వెల్లడి
- ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లకు వర్తించనున్న కొత్త విధానం
- ఆధార్ వినియోగం స్వచ్ఛందం, ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలకు అనుమతి

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ప్రక్రియను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ ఆధారిత అథెంటికేషన్ సదుపాయాన్ని ప్రవేశపెడుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లావాదేవీల్లో మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, అనధికారిక లాగిన్‌లను అరికట్టడంతో పాటు రికార్డుల కచ్చితత్వాన్ని పెంచడం ఈ విధానం ప్రధాన లక్ష్యం. కొత్త విధానం - మిగతా3లో

మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

- ప్రధాని మోదీకి నెతన్యాహు ఆహ్వానం
- ప్రధాని మోదీతో ఫోన్‌లో ఇజ్రాయెల్ ప్రధాని మాట్లాడారు
- కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో జ్యోతిని వెలిగించాలని కోరారు.

వరంగల్ కోట అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్

- రూ.382 కోట్లు మంజూరు
- కాకతీయ వైభవానికి కొత్త శోభ..
- చారిత్రక కట్టడాల పరిరక్షణకు భారీ ప్రణాళిక
- ఖిల్లా వరంగల్ పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు
- సెంట్రల్ ప్లాజా, బస్ టెర్మినల్ నిర్మాణం
- వేయి స్తంభాల ఆలయ పరిసరాల అభివృద్ధి
- కుడా పర్యవేక్షణలో పనులు.. ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రాజెక్టుల అమలు



వరంగల్:

తెలంగాణ చారిత్రక వైభవానికి, కాకతీయుల అద్భుత నిర్మాణ శైలికి ప్రతీకగా నిలిచిన వరంగల్ కోట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం, నగరంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పించడం లక్ష్యంగా రూ.382 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఖిల్లా వరంగల్‌తో పాటు హనుమకొండ నగరంలోని పలు ముఖ్యమైన ప్రాంతాల్లో వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వరంగల్ నగర అభివృద్ధిపై మరోసారి ఆశలు చిగురించాయి. కాకతీయ రాజుల పాలనలో రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్య కేంద్రంగా విరాజిల్లిన ఓరుగల్లు నగరానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. కాకతీయుల కళా వైభవాన్ని ప్రతిబింబించే కోటలు, ఆలయాలు, శిల్ప సంపద నేటికీ పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. - మిగతా3లో

ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

- భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు
- ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
- 2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
- భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
- వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
- నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి

ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీమ్

బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా 126వ జయంతి వేడుకలు

శుభోదయ డైనమిక్ న్యూస్ । నేరేడుచర్ల ఆదివాసుల హక్కుల సాధన కోసం 'జల్--జంగల్--జమీన్' అంటూ నినదించి పోరాడిన వీరుడు కొమరం భీమ్ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివాసీ వీరుడు కొమరం భీమ్ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనలో ఆదివాసులు అడవుల్లోకి వెళ్లకూడదని, పశువులను మేపకూడదని, పోడు వ్యవసాయం చేయకూడదని అనేక

ఆంక్షలు విధించారని తెలిపారు. ఈ ఆంక్షలకు వ్యతిరేకంగా కొమరం భీమ్ పోరాటం సాగించారని, సుమారు 12 గ్రామాల్లో గోండు రాజ్య స్థాపనకు కృషి చేశారని పేర్కొన్నారు. చివరి శ్వాస వరకు ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన ఆయనను, ఒకరి నమ్మకద్రోహం కారణంగా శత్రువులు చుట్టుముట్టి కాల్చి చంపారని వివరించారు. నేటికీ గోండు సమాజం కొమరం భీమ్‌ను దైవంగా ఆరాధిస్తోందని, ఆయన స్మారకంగా జోడేఘాట్‌తో పాటు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలు ఏర్పాటు చేశారని తెలిపారు. యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో వామపక్షాల సూచనలతో అటవీ హక్కుల చట్టం రూపుదిద్దుకోవడంలో కొమరం భీమ్ ఇచ్చిన 'జల్--జంగల్--జమీన్' నినాదం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ధనుంజయ నాయుడు గుర్తుచేశారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్, ఇన్సాఫ్ నాయకుడు ఎస్.కె. సైదా కాశీం, ఎస్.కె. రహీం, ఎస్.కె. షరీఫ్, ఎస్.కె. మెహబూబీ తదితరులు పాల్గొన్నారు.

కామన్ మ్యాన్‌కు ఇదేం కష్టపరీక్ష?

ఆధార్‌లో జిల్లా పేరు మార్పునకే ఇన్ని అగచాట్లా?

మీ సేవలో దరఖాస్తు.. రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు.. అధికారుల కోసం గంటల నిరీక్షణ!

నడిగూడెం (శుభోదయ డైనమిక్ వార్త): ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా, సత్వరంగా అందించాలన్నది పాలకుల లక్ష్యం. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆధార్ కార్డులో నల్గొండ జిల్లాకు బదులుగా సూర్యాపేట జిల్లా పేరును నమోదు చేయించుకోవాలంటే ఓ సామాన్యుడు పడుతున్న ఇబ్బందులు అధికార యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. జిల్లా పేరు మార్పు కోసం రెసిడెన్సీ సర్టిఫికెట్ అవసరమని చెప్పడంతో బాధితుడు మీ సేవ కేంద్రాన్ని ఆశ్రయించాడు. దరఖాస్తు కోసం రూ.10, దరఖాస్తు నింపేందుకు మరో రూ.5, మీ సేవ రుసుముగా రూ.80 చెల్లించాడు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూర్తయిన తర్వాత ధ్రువీకరణ కోసం ఎంఆర్‌ఓ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చింది. అక్కడే అసలు నిరీక్షణ మొదలైంది.

ఒక్క సంతకం కోసం రెండు గంటలు!

దరఖాస్తుపై జీపీఓ ధ్రువీకరణ అవసరం కావడంతో ఆయన కోసం వేచి చూడాల్సి వచ్చింది. దాదాపు రెండు గంటల తర్వాత అందుబాటులోకి వచ్చిన అధికారి పలు వివరాలు అడిగి సంతకం చేశారు. జీపీఓలకు ఇతర బాధ్యతలు అప్పగించడంతో ఆలస్యం జరుగుతోందన్న సమాధానం ఎదురైంది. అనంతరం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంతకం కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఆయన క్షేత్రస్థాయి విధులకు వెళ్లడంతో మధ్యాహ్నం 12 గంటలు దాటినా అందుబాటులోకి రాలేదు.

అధికారుల విధులు ఒకవైపు.. ప్రజల నిరీక్షణ మరోవైపు!

ఉదయం నుంచే కార్యాలయానికి వచ్చిన ప్రజలు తమ పనులు పూర్తికాక గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు క్షేత్రస్థాయి విధుల్లో ఉన్నప్పుడు ప్రజల దరఖాస్తులు నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది.

మీ సేవలు ప్రజల కోసమా.. నిరీక్షణ కోసమా?

ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ, అక్కడ దరఖాస్తు చేసుకున్న తర్వాత కూడా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం ప్రశ్నార్థకంగా మారింది. జిల్లా పునర్విభజనతో మారిన పేరును అధికారిక రికార్డుల్లో నమోదు చేసుకునేందుకు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనా? అధికారుల ఇతర విధుల కారణంగా ప్రజల పనులు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేరా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఏ ప్రభుత్వం వచ్చినా సామాన్యుడి కష్టాలు తీరేదెప్పుడు?



ప్రభుత్వాలు మారుతున్నా, పాలనా విధానాలు మారుతున్నా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగాల్సిన అవసరం ఉంది. ప్రజల సమయం కూడా విలువైనదేనని అధికారులు గుర్తించాలి. దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేసి, కార్యాలయాల్లో సిబ్బంది అందుబాటును నిర్ధారించి, ప్రజలు అనవసరంగా గంటల తరబడి వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మరి ఈ కామన్ మ్యాన్ కష్టాలకు సమాధానం చెప్పేదెవరు సార్? వ్యవస్థ మారేదెప్పుడు?

బూరుగడ్డ రహదారుల అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్ రూరల్: బూరుగడ్డ గ్రామ రహదారుల అభివృద్ధికి సుమారు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బూరుగడ్డ, మాచవరం గ్రామాల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి మంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

రూ.15 కోట్లతో ప్రధాన రహదారుల అభివృద్ధి

బూరుగడ్డ నక్కగండి--బేతవోలు రహదారి (5 కి.మీ.) -- రూ.5.30 కోట్లు

బూరుగడ్డ--హుజూర్‌నగర్ బీటీ రోడ్డు (4 కి.మీ.) -- రూ.4.20 కోట్లు

బూరుగడ్డ--కొత్త మంగాపురం--గౌండ్లగడ్డ రహదారి (4.5 కి.మీ.) -- రూ.3.225 కోట్లు

మర్రిగూడెం--బూరుగడ్డ రహదారి (1.5 కి.మీ.) -- రూ.1.60 కోట్లు అదేవిధంగా ఇటీవల రూ.2 కోట్లకు పైగా నిధులతో రైతులకు ఉపయోగకరంగా ఉండే నాలుగు బ్రిడ్జిల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. బూరుగడ్డ గ్రామానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను

కూడా మంత్రి సహకారంతో సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల ఆర్థిక చేయూత

కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసుల మానవీయత రూ.2.83 లక్షల ఆర్థిక సహాయం అందజేత

మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 22 శుభోదయ డైనమిక్ : అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆయన బ్యాచ్‌మేట్స్ అండగా నిలిచారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో సమిష్టిగా రూ.2,83,500 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవీయతను చాటుకున్నారు.

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బి. పెంటయ్య (50) అనారోగ్య సమస్యల కారణంగా 2026 ఆగస్టు 31న ఉదయం సుమారు 7 గంటలకు తన నివాసంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు ఆయనను ఏఎస్ రావు నగర్‌లోని కనరా బ్యాంక్ జంక్షన్ సమీపంలో ఉన్న జెమ్‌కేర్ పౌలమి ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. పెంటయ్య కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రూ.1,14,500, ఆయన బ్యాచ్‌మేట్స్ రూ.1,69,000 సమీకరించారు. మొత్తం రూ.2,83,500 నగదును ఆయన భార్య బి. రాజమణికి వారి నివాసంలో అందజేశారు.

ఈ సందర్భంగా కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చి. నరేందర్ రావు, ఇన్‌స్పెక్టర్ జి. మల్లేష్, లింగారెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది, పెంటయ్య బ్యాచ్‌మేట్స్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, మృతుని కుటుంబానికి రావాల్సిన సర్వీస్ పరమైన, ఇతర అర్హత కలిగిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

మృత సహోద్యోగి కుటుంబానికి పోలీసు సిబ్బంది, బ్యాచ్‌మేట్స్ అందించిన ఈ సహాయం పోలీసు శాఖలోని ఐక్యత, పరస్పర సహకారం, మానవీయ విలువలకు నిదర్శనంగా నిలిచింది.

మంత్రులు, ఎమ్మెల్యేల కార్లకు ధరల పరిమితి..

తమిళనాడు ప్రభుత్వం మంత్రులు, శాసనసభ్యులకు కేటాయించే అధికారిక వాహనాల కొనుగోలుపై కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. మంత్రులు, ఇతర సీనియర్ ప్రజాప్రతినిధులకు రూ. 26 లక్షల వరకు, ఇతర ఎమ్మెల్యేలకు రూ. 15 లక్షల వరకు గరిష్ఠ ధర పరిమితిని విధిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శాసనసభ్యుల ప్రయాణ భత్యం నిబంధనలను సవరిస్తూ కొత్త గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. నూతన నిబంధనల ప్రకారం.. మంత్రులతో పాటు స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ప్రతిపక్ష నాయకుడు, ప్రభుత్వ చీఫ్ విప్‌ల కోసం కొనుగోలు చేసే వాహనం ధర రూ. 26 లక్షలకు మించకూడదు. మిగతా ఎమ్మెల్యేలందరికీ ఈ పరిమితిని రూ. 15 లక్షలుగా నిర్ణయించారు. ఈ గరిష్ఠ ధరలోనే వాహనం ఎక్స్-షోరూమ్ ధర, పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మోటారు ఇన్సూరెన్స్ ప్రీమియంలు కలిసి ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే, ఏటా ఈ ధరల పరిమితిపై 5 శాతం పెంపునకు కూడా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. వాహనాల కొనుగోలును కేంద్ర ప్రభుత్వానికి చెందిన "గవర్నమెంట్ ఈ-మార్కెట్‌ప్లేస్" పోర్టల్ ద్వారానే చేపట్టాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కొనుగోలు చేసే వాహనాలు తప్పనిసరిగా భారత్ స్టేజ్-ఎ× ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. మంత్రులకు కేటాయించే వాహనాలను తమిళనాడు ప్రభుత్వం తన పేరుపైనే కొనుగోలు చేస్తుంది. స్పీకర్, ఇతర శాసనసభ్యుల వాహనాల కొనుగోలు ప్రక్రియను అసెంబ్లీ సచివాలయం పర్యవేక్షిస్తుంది. మంత్రులు తమ పదవీకాలం ముగిసినప్పుడు, అనర్హత వేటుకు గురైనప్పుడు లేదా ఇతర కారణాలతో పదవిని కోల్పోయినప్పుడు తమకు కేటాయించిన వాహనాలను ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. స్పీకర్, ఇతర ఉన్నత స్థాయి ప్రజాప్రతినిధులకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. అయితే, సాధారణ ఎమ్మెల్యేలు తమకు కేటాయించిన వాహనాల నిర్వహణ, మరమ్మతులు, ఇంధనం, డ్రైవర్ వేతనాల ఖర్చును వారికి చెల్లించే వాహన భత్యం నుంచే భరించాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధుల వాహన అర్హతలు, కొనుగోలు ప్రక్రియ, పరిపాలనా బాధ్యతలపై స్పష్టతనిస్తూ పబ్లిక్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఇ. సుందరవల్లి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

తమ దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న తరుణంలో అండగా నిలిచిన భారత ప్రభుత్వానికి, భారత ప్రజలకు శ్రీలంక ప్రభుత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో పాల్గొన్న శ్రీలంక పరిశ్రమలు, వ్యవస్థాపక అభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి చతురంగ అబేసింఘే ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో భారత్ తమకు వెన్నెముకగా నిలిచిందని ఆయన కొనియాడారు. 2022లో శ్రీలంకను చుట్టుముట్టిన తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని అబేసింఘే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో ఇంధనం, నిత్యావసరాల తీవ్ర కొరతతో పాటు ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటడం, విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటడంతో దేశం అల్లకల్లోల స్థితిని ఎదుర్కొందని వివరించారు. "ఆ కష్టకాలంలో మాకు తోడుగా నిలిచిన భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా ధన్యవాదాలు. మీరు అందించిన ఆర్థిక సహాయం సంక్షోభం నుంచి గట్టెక్కడానికి మాకు ఎంతగానో దోహదపడింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీలంక సంక్షోభం నుంచి పూర్తిగా కోలుకుందని, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అబేసింఘే తెలిపారు. రుణాల పునర్వ్యవస్థీకరణతో పాటు భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కీలక సంస్కరణలు ప్రవేశపెట్టామని వివరించారు. భవిష్యత్తులో రుణ చెల్లింపుల విషయంలో ఎటువంటి రిస్క్ ఉండదని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఇకపై దేశాన్ని స్థిరత్వం నుంచి వృద్ధి పథం వైపు నడిపిస్తామని, ఇందులో మౌలిక సదుపాయాల అభివృద్ధి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి వెల్లడించారు. 1990లలో భారత్ క్రమంగా తన మార్కెట్లను తెరిచిన విధానం తమకు ఒక ఆదర్శమని అభిప్రాయపడ్డారు. పారా-టారిఫ్‌లను తొలగించడం, మరిన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి చర్యలతో వృద్ధిని సాధిస్తామని చెప్పారు. 2019 నుంచి నిలిచిపోయిన అనేక ప్రాజెక్టులను ఇప్పుడు తిరిగి ప్రారంభిస్తున్నామని, రాబోయే 3 నుంచి 5 ఏళ్లలో పారిశ్రామిక, ఆర్థిక మార్పుల కోసం ఇతర దేశాలతో భాగస్వామ్యానికి సిద్ధంగా ఉన్నామని అబేసింఘే స్పష్టం చేశారు.

మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోన్‌లో సంభాషించారు. భారత్?తో దీర్ఘకాలంగా కొనసాగుతున్న సంబంధాలకు మరింత ప్రాధాన్యత ఇస్తూ, ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ప్రధాని మోదీని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆహ్వానించారు. భారత పైలట్ స్మిత్ మచ్చర్‌తో కలిసి వేడుకల్లో జ్యోతి వెలిగించాలని కోరినట్లు వెల్లడించారు. ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం నెతన్యాహు గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన, చిరకాల సంబంధాలను మోదీ ప్రశంసించినట్లు తెలిపారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడటం సంతోషంగా ఉందని నెతన్యాహు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో భారత పైలట్ స్మిత్ మచ్చర్‌తో కలిసి జ్యోతి వెలిగించాలని మోదీని ఆహ్వానించినట్లు వివరించారు. ఈ ఆహ్వానానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారని నెతన్యాహు వెల్లడించారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్, ఇజ్రాయెల్ కలిసి పనిచేస్తున్నాయని మోదీ పేర్కొన్నట్లు తెలిపారు. భూమిపై మాత్రమే కాకుండా గగనతలంలోనూ ఇరు దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయని మోదీ అభిప్రాయపడినట్లు నెతన్యాహు తన పోస్టులో వివరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నుంచి ఫోన్? కాల్? వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో సాధించిన వృద్ధిని ఇరు దేశాధినేతలు సమీక్షించినట్లు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా తమ నిబద్ధతను ఇరువురు నేతలు పునరుద్ఘాటించారని తెలిపారు. అలాగే పశ్చిమాసియా పరిణామాలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపారు. ఆ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పినట్లు పేర్కన్నారు.

విమానంలో పైలట్‌పై దాడి

సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరిన ఫ్లై దుబాయ్ విమానం ఎఫ్‌జెడ్1073లో ఈ ఘటన జరిగింది. విమాన కాక్‌పిట్‌లో సహ పైలట్ దాడి చేయడంతో భారతీయ పైలట్ స్మిత్ మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. ఆ విమానంలో 27 మంది చిన్నారులు సహా మొత్తం 174 మంది ప్రయాణికులు ఉన్నారు. కాక్‌పిట్‌లో కత్తితో జరిగిన దాడిలో తీవ్ర గాయాలపాలైనప్పటికీ మచ్చర్ అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు. కాక్‌పిట్ తలుపు తెరవగలిగారు. దీంతో విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది జోక్యం చేసుకుని దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. అనంతరం విమానాన్ని సౌదీ అరేబియాలో అత్యవసరంగా దింపారు.

ధైర్యసాహసాలకు ప్రశంసలు

విమానంలో జరిగిన తీవ్ర పరిస్థితుల్లో మచ్చర్ వ్యవహరించిన తీరుపై భారత్, ఇజ్రాయెల్ ప్రధానులు గతంలో ప్రశంసలు కురిపించారు. ప్రయాణికుల భద్రతకు ముప్పు ఏర్పడిన సమయంలో ఆయన చూపిన ధైర్యాన్ని ఇద్దరు నేతలూ అభినందించారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించే అవకాశం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం మచ్చర్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే స్మిత్ మచ్చర్?కు ఇజ్రాయెల్ ప్రభుత్వం 'ప్రెసిడెన్షియల్ అవార్డ్ ఫర్ సివిలియన్ హీరోయిజం' పురస్కారాన్ని ప్రకటించింది. ఇది ఆ దేశ అత్యున్నత శౌర్య పురస్కారం.

భారత్-ఇజ్రాయెల్ సంబంధాలకు మరో గుర్తింపు

భారత్, ఇజ్రాయెల్ మధ్య రక్షణ, భద్రత, సాంకేతికత సహా పలు రంగాల్లో సహకారం కొనసాగుతోంది. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో పరస్పర సహకారం, భద్రతా అంశాలపై సమన్వయం ఇరు దేశాల సంబంధాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీకి నెతన్యాహు పంపిన ఆహ్వానం దౌత్యపరంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.

ఆదివాసి హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమరం భీమ్

నేరేడుచర్ల, శుభోదయ డైనమిక్ సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లిలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో కొమరం భీమ్ 126వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.. 'జల్--జంగల్--జమీన్' నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీమ్ పోరాడారని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనలో ఆదివాసులపై విధించిన ఆంక్షలను ఎదిరించి, చివరి శ్వాస వరకు హక్కుల కోసం పోరాడిన వీరుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలకరాజు శ్రీను, పరికె భరత్, ఎస్కే సైదా కాశీం, ఎస్కే రహీం, ఎస్కే షరీఫ్, ఎస్కే మెహబూబీ తదితరులు పాల్గొన్నారు.

టీడీఆర్ లావాదేవీల్లో మోసాలకు చెక్

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లు టీడీఆర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, లాగిన్, దరఖాస్తుల సమర్పణ వంటి సేవల కోసం ఆధార్ ధ్రువీకరణను వినియోగించుకోవచ్చు. డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల పరిపాలనాపరమైన లావాదేవీలకూ ఈ విధానం వర్తించనుంది. దీనివల్ల లావాదేవీల్లో జవాబుదారీతనం పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఆధార్ తప్పనిసరి కాదు

టీడీఆర్ సేవల కోసం ఆధార్ వినియోగం పూర్తిగా స్వచ్ఛందమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆధార్ కార్డుదారుల ముందస్తు అనుమతితోనే అథెంటికేషన్ ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది. ఆధార్‌ను వినియోగించేందుకు ఇష్టపడని వారు లేదా సాంకేతిక కారణాలతో ఉపయోగించలేని వారికి సేవలను నిరాకరించబోమని ఉత్తర్వుల్లో పేర్కొంది.

ప్రత్యామ్నాయ గుర్తింపు కార్డులతో అవకాశం

ఆధార్‌కు బదులుగా పాస్‌పోర్ట్, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన ఇతర ఫొటో గుర్తింపు కార్డులను సమర్పించి ధ్రువీకరణ పొందవచ్చు. ఆధార్ చట్టం, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ)తో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

డిండికి నీటి తరలింపు ఆపండి

-మొదటిపేజీ తరువాయి

సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో, డిండి ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలను నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాము డిండి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరుల నుంచి నీటిని మళ్లిస్తే పాలమూరు ఆయకట్టుకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. కావున, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే అంశాన్ని పరిశీలించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను, అభిప్రాయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సావధానంగా ఆలకించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించి, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రాంత ప్రయోజనాలను కాపాడాలన్న విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఈ సందర్భంగా నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

సన్నాలకు సిరులు.. ఆనందంలో అన్నదాతలు

మిర్యాలగూడ: ధాన్యం రైతులకు కలిసివస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సన్నధాన్యానికి క్వింటాకు రూ.4 వేలకుపైగా రికార్డుస్థాయిలో ధర వస్తోంది. సరిగా వర్షాలు కురవకపోవడం, ప్రాజెక్టుల్లో నీరు నిల్వ లేకపోవడం, భూగర్భజలాలు అడుగంటిపోవడంతో వానాకాలంలో పూర్తిస్థాయిలో వరి సాగు చేయలేదు. సాగర్ ఆయకట్టులో బోర్లు, బావుల కింద మాత్రమే రైతులు సన్న రకం వరి సాగు చేశారు. సాగు తగ్గడం, ధాన్యం తక్కువగా ఉండటంతో సాగు చేసిన రైతులకు కలిసివస్తోంది.

నల్లగొండలో 10.51 లక్షల మెట్రిక్ టన్నులు

నల్లగొండ జిల్లాలో 6 లక్షలకు పైగా ఎకరాల్లో వరి సాగవుతుందని సీజన్ ప్రారంభంలో అధికారులు అంచనా వేశారు. కానీ 70శాతం (3,60,795) ప్రాంతంలో వరి సాగు చేశారు. 10.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, ఇందులో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు లెక్కలు వేస్తున్నారు. జిల్లాలో సుమారు 20 వేల ఎకరాలు సాగునీరు లేక ఎండిపోతాయని అంచనా వేశారు. ప్రధానంగా కనగల్, నల్లగొండ ప్రాంతాల్లో 2,500 ఎకరాలు ఎండిపోయినట్లు గుర్తించారు. సాగు తగ్గడంతో ధాన్యంపై ఆధారపడిన రైస్ ఇండస్ట్రీ సన్న ధాన్యానికి ధర పెంచేసింది. వారి మిల్లులు కెపాసిటీకి అనుగుణంగా ధాన్యం (ఝఅఝ ఐష్టుఅఝఎ) కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ఇప్పటికే కార్యాచరణ మొదలుపెట్టారు. గోదావరి తీర ప్రాంతంలో ఉన్న నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా వరి పంట సాగు చేయడంతో నల్లగొండ జిల్లాకు చెందిన మిల్లర్లు బ్రోకర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. రవాణాతో కలుపుకొని రూ.4 వేలకుపైగా ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పండించిన ధాన్యానికీ ఆ మేరకు ధర చెల్లిస్తున్నారు.

కొత్త బోర్లు బంద్.. ఉల్లంఘిస్తే భారీ జరిమానా!

హైదరాబాద్: తీవ్ర వర్షాభావం రీత్యా భూగర్భ జలాలు వేగంగా అడుగంటుతున్నాయి. క్యూర్ పరిధిలో అపార్టుమెంట్లలోని బోర్లు మొరాయిస్తున్నాయి. వచ్చే రుతుపవనాల వరకు ఉన్న 8 నెలలు అత్యంత కీలకం. దీంతో అధికార యంత్రాంగం నీటి వృథాపై చర్యలకు దిగింది. కొత్త బోర్ల తవ్వకాలపై నిషేధం విధించింది. విషయంలో క్షేత్రస్థాయి తనిఖీలకూ సిద్ధమైంది. నిర్మాణ రంగానికి శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని తప్పనిసరి చేసింది. ఈ ఆంక్షలు తాగునీటికే కాక నిర్మాణాలు, ఇతర అవసరాలకు వర్తిస్తాయి.

నడిగూడెం--రామచంద్రపురం రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంట

వెంటనే మరమ్మతులు చేపట్టాలి: మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే జలీల్

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండల కేంద్రం నుంచి కాగిత రామచంద్రపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంట వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలతో గుంట రోజురోజుకూ పెద్దదవుతుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే జలీల్ తెలిపారు. ఈ రహదారి మీదుగా రామచంద్రపురం, సిరిపురం, వల్లాపురం, నారాయణపురం, ఖమ్మం, పాలేరు, కరివిరాల, చెన్నకేశవపురం తదితర ప్రాంతాలకు నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని పేర్కొన్నారు. రద్దీగా ఉండే రహదారిపై గుంట కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుంటకు మరమ్మతులు చేపట్టి, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎస్కే జలీల్ కోరారు.

సీపీఎం సీనియర్ నాయకుడు ఊరిమల్ల వెంకటాచారి మృతి

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ఊరిమల్ల వెంకటాచారి గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వైద్యం పొందుతూ తుదిశ్వాస విడిచారు. వెంకటాచారి మృతి పట్ల సీపీఎం వల్లాపురం గ్రామ శాఖ, నడిగూడెం మండల కమిటీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయనకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రూ.10 కోట్లతో రహదారుల అభివృద్ధి.. మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండలంలోని శ్రీరంగాపురం నుంచి సిరిపురం, శ్రీరంగాపురం నుంచి వల్లాపురం వరకు రెండు ప్రధాన రహదారులను రూ.10 కోట్లతో తారు రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి శ్రీరంగాపురం గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.
ఈ రహదారుల అభివృద్ధితో శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు రాకపోకలు సులభతరం కానున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

పార్టీ శ్రేణులకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పిలుపు



మేడ్చల్--మల్కాజిగిరి, అక్టోబర్ 22 శుభోదయ డైనమిక్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. షంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన నాయకత్వం వహించారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఎన్నికల్లో విజయం సాధించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమష్టిగా కృషి చేయాలని సూచించారు. పట్టభద్ర ఓటర్లను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.
గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు. పక్కా ఎన్నికల వ్యూహంతో ముందుకు సాగుతూ, పట్టభద్ర ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.

డివైడర్‌ను ఢీకొన్న పల్సర్ బైక్.. యువకుడు మృతి

శుభోదయ డైనమిక్ న్యూస్ -- మునగాల, అక్టోబర్ 22: సూర్యాపేట జిల్లా మునగాల మండలం మాధవరం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌కు చెందిన ముడిదాపు కుమార్ (22), తండ్రి దుర్గారావు, తన సొంత పనిమీద హైదరాబాద్ నుంచి విజయవాడకు పల్సర్ బైక్‌పై వెళ్తుండగా, అక్టోబర్ 21న మాధవరం గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై నుంచి కిందపడిన కుమార్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి ముడిదాపు ఈశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మునగాల ఎస్ఐ ఎం. సంజీవరెడ్డి తెలిపారు.

ఇంట్లో చోరీ -- రూ.2.40 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు అపహరణ

శుభోదయ డైనమిక్ న్యూస్ హుజూర్ నగర్ : హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బూర్గశీ వెంకటేశ్వర్లు ఇంట్లో చోరీ జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదుదారుడు ఈ నెల 16.10.2026 నుంచి 22.10.2026 మధ్య ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
చోరీకి గురైన వస్తువుల విలువ సుమారు రూ.2,40,000 ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు మేరకు పోలీసులు సిహెచ్ నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

రాజావారి కోటలో కనకదుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలంలోని రాజావారి కోటలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్-2026 విజేతగా డీవీఎంసీసీ జట్టు

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): నడిగూడెం మండలంలో నిర్వహించిన ఉత్తమ్ పద్మావతి ప్రీమియర్ లీగ్-2026 క్రికెట్ పోటీల్లో డీవీఎంసీసీ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. ఉమా టీం కోదాడ జట్టు ద్వితీయ బహుమతి, అంబేద్కర్ యూత్ నడిగూడెం జట్టు తృతీయ బహుమతి గెలుచుకున్నాయి. విజేత జట్లకు స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నవీన్ రెడ్డి, స్థానిక ఎస్సై తేజస్విని, నారాయణపురం సర్పంచ్ పుష్పావతి నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులను అభినందించి, క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

విద్యార్థిని సాయి భవితకు ఆర్యవైశ్య సంఘం ఆర్థిక సహాయం

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కరివిరాల గ్రామానికి చెందిన జల్ల వెంకన్న కుమార్తె సాయి భవిత కళాశాల ఫీజు చెల్లింపు నిమిత్తం మండల ఆర్యవైశ్య మహాసభ తరపున రూ.20,216 ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం కరివిరాల గ్రామానికి వెళ్లి విద్యార్థినికి ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అరవపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి వందనపు చంద్రమోహన్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వర్లు, చల్లా అశోక్ కుమార్, చిత్తలూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

కన్నెబోయిన శేషమ్మ మృతి బాధాకరం

నడిగూడెం, అక్టోబర్ 22 (శుభోదయ డైనమిక్ వార్త): సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన కన్నెబోయిన శేషమ్మ మృతి బాధాకరమని పలువురు పేర్కొన్నారు. బుధవారం రత్నవరం గ్రామంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శేషమ్మ మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపుల జోరు.. అబ్కారీ శాఖ నిఘా ఏదీ?

నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు

బెల్ట్ షాపులపై నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవాలి: స్థానికుల డిమాండ్

శుభోదయ డైనమిక్ న్యూస్ -- హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో బెల్ట్ షాపుల నిర్వహణపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు మద్యం విక్రయాలు సాగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చిన్న బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు!

కొన్ని ప్రాంతాల్లో మద్యం కొనుగోలుతో పాటు అక్కడే కూర్చొని సేవించే ఏర్పాట్లు కూడా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. జనావాసాలు, ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలకు సమీపంలో ఇలాంటి విక్రయాలు కొనసాగుతుండటంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన

హుజూర్‌నగర్‌లో ఇటీవల చోటుచేసుకున్న మహిళ హత్య, వేపల సింగారంలో హత్యాయత్నం, మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో భార్యపై భర్త దాడి ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనలకు మద్యం మత్తు కారణమా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, మద్యం దుర్వినియోగం వల్ల కుటుంబాలు, సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తం కావాలని స్థానికులు కోరుతున్నారు.

అబ్కారీ శాఖ స్పందించాలి

బెల్ట్ షాపుల నిర్వహణ, మద్యం విక్రయాల సమయాలు, అనుమతుల పరిస్థితిపై అబ్కారీ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తున్నట్లు తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అర్ధరాత్రి వరకు అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పండుగ సాయన్న ప్రజా వీరుడు

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు

శుభోదయ డైనమిక్ న్యూస్ -- సూర్యాపేట, అక్టోబర్ 22: నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి, నిరుపేదల ఆకలి తీర్చిన ప్రజా వీరుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అణగారిన వర్గాల కోసం పోరాటం

పండుగ సాయన్నను తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పిలుస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. నిజాం పాలకుల ధాన్యాగారాల నుంచి ధాన్యాన్ని తీసుకొచ్చి పేదలకు పంచిపెడుతూ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడారని గుర్తుచేశారు. ధనవంతులు, భూస్వాముల ఆధిపత్యానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పేదల పక్షాన నిలిచిన గొప్ప ప్రజా వీరుడని కొనియాడారు.

అధికారులు, సంఘాల నాయకులు హాజరు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డీఆర్వో ప్రేమ్‌రాజ్, బీసీ సంక్షేమ అధికారి విశాల్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, డీసీఓ శ్రీరామ్‌తో పాటు వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. వారిలో ముదిరాజ్ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షుడు ఈదుల యాదగిరి, కళా కరుణాకర్, కందుల రమేష్, చలమల నరసింహ, జై గౌడ అధ్యక్షుడు బూర మాల్సూర్ గౌడ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. వీరాచారి, టీయూడబ్ల్యూజే--ఐజేయూ సూర్యాపేట జిల్లా ప్రచార కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాం ప్రభు, మాజీ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దున్న శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ బి. చంద్రశేఖర్

శుభోదయ డైనమిక్ న్యూస్ నల్గొండ బ్యూరో , నకిరేకల్ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఓపీ రిజిస్టర్, వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. ఫార్మసీ, అత్యవసర విభాగం, లేబర్ రూమ్, స్టోర్ రూమ్, గైనకాలజీ వార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభతో పాటు ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు.

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, లైటింగ్ సదుపాయాలు మెరుగుపరచాలని, రోగులు, వారి సహాయకుల కోసం పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఉపయోగించిన సిరంజీలు, ఇతర వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా తొలగించాలని స్పష్టం చేశారు. అనంతరం వివిధ వార్డుల్లోని రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి

కేసుల దర్యాప్తులో నాణ్యత పెంచాలి: జిల్లా ఎస్పీ కె. నరసింహ

శుభోదయ డైనమిక్ న్యూస్ -- సూర్యాపేట, అక్టోబర్ 22: సూర్యాపేట జిల్లా ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు దస్త్రాలు, దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. రికవరీలో ఉన్న వాహనాలు, కేసులకు సంబంధించిన సామగ్రిని తనిఖీ చేసి, పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ, నేరస్థులకు న్యాయస్థానాల్లో శిక్షలు పడేలా పటిష్టమైన ఆధారాలు సేకరించాలని ఆదేశించారు.

నేరాల నియంత్రణకు పటిష్టమైన నిఘా

పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు నిరంతర గస్తీ నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను సందర్శిస్తూ స్థానిక సమస్యలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతంగా పనిచేసినప్పుడే పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ తనిఖీలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్సై ఐలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంపాదకీయం

మళ్లీ తెరపైకి డీలిమిటేషన్

దేశ రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. ఇరాన్ యుద్ధం వలన దేశం లో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యం లో కేంద్రంలోని పాలక, ప్రతిపక్షాలు విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయాలకు పదును పెడుతున్నాయి. దురదృష్టవశాత్తూ జెన్ జీలకు కూడా ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు పట్టడం లేదు. సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం ఒకవైపు సిజెపి, మరోవైపు ఇండీ కూటమి ఎన్‌డిఏ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడిని కొనసాగిస్తూ, నిరసనలతో దేశ రాజధానిలోను, ఇతర రాష్ట్రాల్లోను తమ ఆందోళనలను ఉధృతం చేస్తుండగా, మరొక వైపు కేంద్ర ప్రభుత్వం ప్రత్యర్థులను కట్టడి చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇంతకు ముందే జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి సంబంధించి, కాక్రోచ్‌లు నిర్వహించిన ఉద్యమానికి స్పందించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించి, సోనమ్ వాంగ్‌చుక్ చేత నిరాహార దీక్ష విరమింప చేసిన కేంద్ర ప్రభుత్వ పెద్దలపై మరోసారి ఒత్తిడి పెంచి, ఇప్పుడు సిఇసి జ్ఞానేశ్ కుమార్ చేత రాజీనామా చేయించాలని వైరి పక్షాలు పట్టుబడుతున్నాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో బొద్దింకల ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రస్తుతం సిఇసి విషయంలో తలెత్తిన నిరసన జ్వాలలను పట్టించుకోవడం లేదు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిజెపి, ప్రతిపక్షాల ఆందోళనలను అణచివేయడానికే ఎన్‌డిఏ ప్రభుత్వం మొగ్గు చూపడం గమనార్హం. ప్రత్యర్థుల ఆందోళనలకు లొంగిపోతే కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా తాము వారు చేసిన ఆరోపణలను అంగీకరించినట్టే అవుతుందని భావించి ఉండవచ్చు. అందుకే ఈ నిరసనలను పట్టించుకోకుండా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి డీలిమిటేషన్ బిల్లుతోపాటు, మహిళలకు చట్టసభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఆమోద ముద్ర వేయించుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఈ బిల్లులు ప్రస్తుతం జరుగుతున్న సిజెపి, విపక్షాల నిరసనల నుండి దారి మళ్ళించడానికా? లేక ప్రతిపక్షాలు మహిళల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని ప్రజల్లో దురభిప్రాయం కలిగించడానికా? అనే అంశాలను పక్కనబెడితే డీలిమిటేషన్ బిల్లును, మహిళల రిజర్వేషన్ల బిల్లుతో ముడిపెట్టి, తాము అనుకున్న లక్ష్యం సాధించడానికే సన్నద్ధమవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో డీలిమిటేషన్ బిల్లుపై వ్యతిరేక గళం వినిపించిన స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రస్తుతం ఎన్‌డిఏకు దగ్గరవుతున్న సూచనలు అగుపిస్తున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ నుండి చీలిన పలువురు ఎంపిలు, ఇతర పార్టీలకు చెందిన సభ్యులు ఈ బిల్లులను గట్టెక్కించడంలో సహకరిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, పార్లమెంటు లోను, కేంద్రంలోను దక్షిణాది రాష్ట్రాల ప్రాభవం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాలు ఆధిపత్యం చెలాయిస్తాయనే వాదన సత్యదూరం కాదు. అయితే లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల చట్టసభల సీట్లను 50 శాతం పెంచి పునర్విభజన చేపట్టడం కొంతలోకొంత ఉపశమనం కలిగించే చర్య అయినప్పటికీ, ఇది పూర్తి స్థాయిలో సంతృప్తి కలిగించే చర్య మాత్రం కాబోదు. ప్రతిపక్షాలు సూచించిన విధంగా డీలిమిటేషన్ బిల్లు పక్కన బెట్టి, ఇప్పుడున్న 543 స్థానాల్లోనే మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడానికి కేంద్రం అంగీకరించదు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు సీట్ల విషయంలో అధికంగా లబ్ధి పొందుతాయి. దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఉత్తరాది ప్రాబల్యం పెరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, తీవ్ర వివక్షకు గురయ్యే అవకాశాలున్నాయి. నిజానిజాల సంగతి ఎలా ఉన్నా, ఇప్పటికే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలనుండి అధిక మొత్తంలో పన్నులు గుంజి, దక్షిణాదికి లాంఛనంగా నాలుగు మెతుకులు విదుల్చుతూ, ఉత్తరాదికి మేలు చేస్తున్నదనే వాదన విస్తృతంగా వ్యాప్తిలో ఉంది. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు జోరందుకోవడంతో అప్రమత్తమైన కేంద్రం అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను 50 శాతం పెంచుతామని ప్రకటించింది. అయితే కేంద్రం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లులో ఈ విషయమై స్పష్టత కొరవడిందని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ గతంలోనే నిలదీసింది. అయితే గతంలో ప్రవేశపెట్టిన బిల్లులోని అంశాలను మారుస్తారా? లేక యథాతథంగా బిల్లును ప్రవేశపెడతారా? కాంగ్రెస్ కోరినట్టు ప్రతిపక్షాలతో సంప్రదిస్తారా? అనే విషయాలపై సందిగ్ధత తొలగితే కాని, ఈ అంశంపై పూర్తి స్థాయిలో స్పష్టత రాదు. చట్టాలుతెలుసుకోండి మరిన్ని కనుగొనండి చట్టాలు తెలుసుకోండి పథకాలు చూడండి రాజకీయాలు చూడండి ప్రస్తుతం దేశంలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌కు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు లోక్‌సభ లో 55 సీట్ల వ్యత్యాసముంది. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణ విషయంలో 63 సీట్ల వ్యత్యాస ముంది. తమిళనాడుతో పోల్చిచూస్తే ప్రస్తుత యుపి లోక్ సభ సీట్లు 41 సీట్లు అధికం. జనాభా ప్రాతిపదికన కాకుండా అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్లు పెంచితే ఆంధ్ర, యుపిల మధ్య 82 సీట్లు, తెలంగాణతో పోల్చి చూస్తే 94 సీట్లు, తమిళనాడు, యు.పి ల మధ్య 61 సీట్ల వ్యత్యాసముంటుంది. ఏ విధంగా చూసినా పెద్ద రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతమున్న లోక్‌సభ సీట్ల సంఖ్య 543 నుండి 816కు పెంచడం వలన పెరిగే లోక్‌సభ సభ్యుల సంఖ్య వలన ప్రభుత్వ ఖజానాపై మరింత భారం పడే అవకాశముంది. ఇక రాష్ట్రాల్లో పెరిగే శాసన సభ్యుల సంఖ్య వలన కూడా విపరీతమైన ఆర్థిక భారం పడుతుంది. ఈ భారాన్ని ప్రజల మీద మోపడం భావ్యమా? ఇప్పటికే సామాన్య ప్రజలపై వివిధ మార్గాల్లో ప్రభుత్వాలు ఆర్థిక భారం మోపుతున్నాయి. పెద్ద పెద్ద నియోజకవర్గాలను విభజించి, అధికార వికేంద్రీకరణ చేయడం సముచితమే. అయితే ప్రభుత్వ నిర్ణయాలు కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నా లుక ఊడిన చందంగా పరిణమించరాదు. డీలిమిటేషన్ హేతుబద్ధంగా జరగాలి. ఉత్తర, దక్షిణ భారతాల మధ్య విభేదాలు తలెత్తకూడదు. డీలిమిటేషన్‌పై లోతైన మేధోమథనం జరగాలి. తీవ్రమైన కసరత్తు జరగాలి. అందరికీ ఆమోదయోగ్యం పద్ధతిలో డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టాలి.

EDITOR & PUBLISHER : PARVATHAM PARAMESH, PLACE OF PUBLICATION : 4-68, LAL LAXMI PURAM, KALLURU, MEDARAM NEREDCHARLA RAOD, SURYAPET,TELANGANA - 508218.
PRINTER : LAXMI NARAYANA KARNATI, RATNA GRAPHICS, PRINTING PRESS (NAME & ADDRESS) 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPPOSITE POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013. TGTEL/26/A2416, SHUBODHAYA DYNAMIC VAARTA